'ఫరవా లేదులే. తీసుకోరా' అన్నాడు సోమయాజులు నవ్వుతూ.

హారను మ్రోగింది. పెద్ద శబ్దం చేసుకుంటూ ఒక చిన్న భూతంలా కదిలింది కారు.

'ఉంటాను పెదనాన్నా' అంటూ చెయ్యి ఊపాడు సాంబు.

'మంచిది. జాగ్రత్త. అమ్మను ఉత్తరం వ్రాస్తూండమని చెప్పు.' అన్న సోమయాజులు ఆఖరిమాటలు కారు డ్రు శబ్దంలో లీనమైపోయి సరిగా వినిపించలేదు సాంబుకు. పెత్తండ్రి యిచ్చిన రూపాయిలు సంతోషంతో జేబులో ఘల్లుఘల్లని మ్రోగించుకుంటూ గబగబ యింటికి వచ్చేశాడు సాంబు. రూపాయిలు చూసి తల్లి అడిగింది.

'ఇవి ఎక్కడివి రా?'

'పెదనాన్న యిచ్చాడు, నాకు, చెల్లాయికి.'

సోమయాజులు మనస్తత్వం ఎరిగిన మాణిక్యం ఏ పరిస్థితుల్లో యీ సొమ్ము అతను యిచ్చి ఉంటాడో అర్థం చేసుకుని నవ్వుకుంది.

'అమ్మా! నాన్న ఎవరో స్నేహితు లింటికి చూడ్డానికి వెళ్లారుటే!' అన్నాడు సాంబు రూపాయిలు తన పెట్లో దాచుకుంటూ.

'ఎవరు చెప్పారు?'

'పెదనాన్న!'

'అలాగా' అంటూ మాణిక్యం జాలిగా కొడుకువైపు చూసింది. భోజనం చేసి ఒడిలో పడుకున్న కాంతను ప్రక్కమీద పడుకోపెట్టి, సాంబును మరోక ప్రక్క పర్చి, నిద్రపోదామని, పెద్ద హరికేనులాంతరు ఆర్పి, [illegible] లాంపు వెలిగించింది ఆమె.

గదిలోని అంధకారంలో మినుకు మినుకుమంటూ గ్రుడ్డిదీపం గాలికి అల్లల్లాడుతోంది. మాణిక్యం తన ప్రస్తుత జీవితాన్ని ఒక్కసారి స్మరించుకుని కన్నీళ్లు కారుస్తూ నిద్రపోయింది. [ఇంకా వుంది]


కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
రెండు భాగములు
ఒక్కొక్క భాగం
వెల రూ 3-8-0
పోస్టుఖర్చు ప్రత్యేకం.

హకల్ బెరిఫిన్
వెల: రు. 2-0-0 లు.
పోస్టుఖర్చులు అదనము.
ఆంధ్ర గ్రంథమాల మద్రాసు.


# రాజా పాడిన విషాదగీతం

"జ్యేష్ఠ"

నేను ఆ యింట్లో అడుగెట్టిన ఆరుమాసాలకి కళ నా హృదయ ద్వారాలు దాటి లోపలకి వచ్చింది. ఆమెని ఇల్లుగలావిడకు పరిచయం చేస్తూ అన్నాను "వీళ్ల అమ్మమ్మకి కూడా మీలాగే సంప్రదాయాలంటే పంచప్రాణాలూనండి" (ఆవిడపోయి పదేళ్లైంది) ఆ మాటలకి ఆవిడ ఎంతో ఇదైపోయి "అట్లాగనా! అయితే నా చెల్లెలు పిల్లని మంచి కట్టుడిలోనే ఉంచిఉంటుంది. ఈ రోజుల్లో ఆడపిల్లలకుండే సంగీతంలాంటి పాడలవాట్లేం లేవుకదా! ఉండవులే" అంది తన ముఖంమీది ముడతలు మాయం చేసి. (ఆవిడ సిపాయి పితూరీనాటిదో అంతకంటె పదేళ్లు చిన్నదో అని నా అంచనా. తనవయస్సువాళ్లు, అంతకంటె పెద్దవాళ్లు జీవితంపై మమత కలిగిఉండడం అనవసరం, అసంభవం అని ఆవిడకు ఘట్టినమ్మకం కాబోలు. కళ అమ్మమ్మ చెల్లెలంది) నా కేం చెప్పాలో తెలియలేదు కళ పళ్లు బిగించి నవ్వుతూ అంది: "పాడలవాట్లేం లేవండి." నాకు ఆ రాత్రి అన్నం నోటికక్కలేదు కళ "పాకశాస్త్రం" ముంగుంచుకొని వండకపోయి నాను.

నేను చేసేఉద్యోగం, ఒక కంపెనీకి చెందిన ఆఫీసులో ఫైళ్ళముందు కూర్చుని చెముటోడ్చడం. ఉద్యోగం ఒచ్చేముందు అదేఆఫీసుకు బయట చెముటోడ్చేవాణ్ణి. హోటల్లో జీవాన్ని చంపుకొని, ఆఫీసులో పూర్తిచేయగా మిగిలిన ఫైళ్లలో మిత్రుల యిళ్ళవద్దకు స్టీపట్టి, యిప్పుడు యింటికి బయలుదేరితే తెల్లారవచ్చునే భయంతో ఏ పుణ్యాత్ముడి ఇంటికో కాపలాకాసేవాణ్ణి, దోమల సంగీతానికి లయగా భజన చేస్తూ, మనస్సులో దేవుణ్ణి తల్చుకుంటూ.

నేను సంగీతం అంటే చెవికోసుకుంటాను. అది నా పూర్వజన్మ దుష్కృత ఫలితం అని నా భావం. (నాయీ భావంలో కళకి సానుభూతి, సంపూర్ణ విశ్వాసం ఉన్నాయి) మా ఇల్లుగలావిడ సంగీత ద్వేషి. ఆరుద్రగారు ఎదుర్కొన్న ఇల్లుగలావిడకి అప్పగారై ఉండవచ్చు. అంచేత నా కొచ్చిన గాంధర్వం ప్రదర్శించడానికి నాకు భయంగానే ఉండేది. అక్కడికీ రాత్రి ఎప్పుడుమాత్రమే పాడేవాణ్ణి. ఇల్లుగలావిడకు కళ సంగీతం పాడదని వల్లమాలిన అభిమానం ఆమెపైన. ఆవిడ నాతో అనేది. "ఒరేయ్! మనవడా! నీకు ఇలాంటి మంచి సంప్రదాయాల్లో పెరిగిన పెళ్లాం వచ్చింది కాబట్టి సరిపోయింది. లేకపోతే నీ కూని రాగాలతో, కుక్క అరుపులతో నన్ను ఏ నాడో మట్టిలో కలిపేసేవాడివే" ఆమాటలు విన్నప్పుడు నాకు నా కంఠం, గానకళా పరిజ్ఞానంపై ఉన్న అభిప్రాయాలు నిజమే ననిపించేవి. నా కంఠంలో మాధురికి ఆ ముసలిప్రాణం ఎంత బాధపడిందో అని జాలేవేసేది. ఆవిడకు సరిగా మాటవినపడదు కదా, నా కంఠంలోని గార్ధభాల నేలా కనుక్కుందా అని ఆశ్చర్యం వేసేది. అంచేత కావిడ పసుపుకీ, పాముకీ మధ్యస్థితిలో ఉందనుకొన్నాను. (పామయితే చెవుడుండదు) కాని ఆ చెవుడు ఎల్లప్పుడూ ఉండదని అప్పులవాళ్లూ, పన్నులవాళ్లూ, వీధులుతుడిచేవాళ్లూ, బిచ్చగాళ్లూ పిలిచినప్పుడుమాత్రమే ఆవిడను కాపాడేందుకు వస్తుందని కళ కని పెట్టింది. (నాకు తోచనే లేదుసుమండీ. ఆడవాళ్లెప్పుడైనా సూక్ష్మగ్రాహులు.)

నాకున్న ఒక్క దురభ్యాసమూ కూని రాగాలాపన. నేను నాతోటి గుమాస్తాలకు వినపడేటట్టు ఆ కూనిరాగం అందిస్తే వారు నన్ను ఏం చేసేవారో ఆలోచిస్తే నా గుండెల్లో రైళ్లు పరుగెత్తుతాయి. మా ఆఫీసరుమాత్రం పాముచెవులవాడు, నరాంతక బిరుదాంకితుడు. కాని దయార్ద్ర హృదయుడు కనుక ఆరుద్రగారి ఆఫీసరులా "నో హమ్మింగ్ ప్లీజ్" అని ఏడిపించకుండా, దేశంలోకల్లా పెద్ద సంస్థ "నిరుద్యోగ సంస్థ"లో కాని ఖర్చు లేకుండా సభ్యత్వం ఇప్పించాడు.

ఉద్యోగం ఊడిన ఉత్సాహంలో (జీతం నెలమధ్యలో వచ్చింది!) నా కూనిరాగం ద్విగుణీకృతోత్సాహంతో కాని రోగంగా మారింది. నా సంగీత వేదనలో ఏకైక భాగస్వామిని కళ నన్ను మరో ఉద్యోగం చూడమంది. నేను 'సరే'నన్నాను కాని తిరిగి ఆ బందిఖానాలో స్వచ్ఛంద బాధితుడుగా చేరతానా? అక్కడ మా డైరీలు మా ఆఫీసరు కోరికలకి అనుగుణంగా రాసుకోవాలి. అప్పుడు నేను చేసేపని ఇది. అకో

# ★ రాజాపాడిన విషాదగీతం ★

బరు ఒకటి: (మా ఆఫీసుంది) 8-11; 2-8 షిఫ్టులతో నిర్విరామమైన కుస్తీ. అక్టోబరు రెండు: డిటో అదే వరస. మధ్యమధ్య సెలవులని పేరుగల రోజులు వచ్చినా మా డైరీ మారేదికాదు. ఇప్పుడు నా డైరీ నేనే రాసుకోవాలని షర్టు బిగించి కూర్చున్నాను. అబ్బే. నే చేసేచర్య ఉండాలిగా దినచర్య వ్రాయడానికి! అదే ఇది.

తెల్లవారుతుంది, ఇల్లుగలావిడ చెంబుల యుద్ధంతో (నగరంలో కోడుల గోల భాగ్యం లేదు). కాఫీ సేవించాక ఆవిడ ఓ పూజ చేస్తుంది ఇల్లుగలావిడ కన్నీళ్లు తుడిచేందుకు. ఆవిడ మడికట్టుకొని (అప్పుడే అంట్లు తోమేటప్పుడు కట్టుకున్న చీరతో) పూజాగృహం' ప్రవేశించి కొన్ని ఫోటోలకు పూజచేస్తుంది. నిజానికి ఆ ఫోటోల్లో ఒకటి శ్రీ. శ్రీ. డి. రెండోది రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు. అవిగాక ఒక బుద్ధుడి ప్లాస్టిక్ ప్రతిమ ఉంది. ఇవి చూచి ఇల్లుగలావిడ సంతోషిస్తుంది. (చూడండి. మనం గొప్పవాడు అనుకునే ఒకాయన పొరపాటుగా ఓ మాటన్నాడనుకోండి. మనం అది కూడా గొప్పదై ఉండాలని ఊహించి నడుము బిగించి 'ఇది గొప్పది' అనేందుకు ఏదో ఆధారం కనిపెట్టి ఎదుటివారిని నమ్మించ చూస్తాం. మన మనస్సుకుండే ఈ జబ్బే ఇల్లుగలావిడ కళ్లకుంది. ఇది పూజాగృహం కనుక ఇందులో ఫోటోలు దేవుళ్ళ ఫోటోలుగా కనిపిస్తాయావిడకి). తరువాత ఆవిడ ఏవో పాటలు పాడుతుంది (అవి 'నా స్టిక్'లోవని నా నమ్మకం) ఇల్లుగలావిడ అడుగులసడి విని ఆవిడ గట్టిగా అంటుంది తన కోకిల కంఠంతో: "ఎన్నిమార్లు చెప్పినా ఓ అగరొత్తుల కట్ట తెమ్మంటే తేరు. పూజలో అగరుధూపం లేకుండా ఎలా?" పాపం ఇవి విని ఆ వృద్ధురాలు సంతోషిస్తుంది. ఆవిడ వెళ్ళిపోయాక నే నంటాను: "ఆవిడకు కనపడదుకదా. పోనీ ఓ సిగరెట్టు వెలిగించి పెడితేనేం? శ్రీ. శ్రీ. పొగాకు ద్వేషి కాదు. బుద్ధుడికీ, గాంధీజీకి దేశవాళీ పొగాకు పై దొర్ల పొగాకంటే ఉన్నంత అయిష్టం ఉండదు." ఆవిడ నా నోరుమూసి నవ్వుతూ బయటకు తరుముతుంది అప్పులవాళ్లు రావచ్చునే భయంతో.

ఆవిడ తరుమకపోయినా నాకూ ఆ సన్నని రోడ్డంటే ఇష్టమే. "తీరని కోరికలు - వెర్రిపోకడలు" అనేవి ఎట్లాగుంటాయో ఉదాహరణలతో చూపించి అవి తీర్చమని అప్పులవాళ్ళకన్న ఓపికతో, స్నేహభావంతో వేధించే పుత్రరత్నం నాకింకా కలగలేదు. ఆవిడ నా ప్రేమదేవత. నా అదృష్టంకొద్దీ పెద్దల దృష్టిలో పడి మంచి దనిపించుకొని నాదైంది. ఆ పెద్దలు శుభలేఖల్లో వ్రాసినది కాస్తా జరిపించి ఊరుకున్నారా? ఊహుం. 'దైవం రక్షించి నీకడుపున పదికాయలు కాసి'...అంటూ శపించారు అసూయవల్ల కాబోలు. నా పూర్వజన్మ సుకృతంకొద్దీ నాకింకా కాయలు కాయలేదు.

అయితేనేం గుమ్మం దిగుతూంటే దూరాన అప్పులవాళ్ళు కనిపిస్తారు "వీడి బాకీ గగనకుసుమమే" అనుకొన్నారేమో ఆకాశంకేసి చూస్తూ మధ్యమధ్య చిత్తబంధి ఆప్యాయంతో విడిచిన పాతరేకు డబ్బాలను తన్నేస్తూ (బాల్చీ తన్నేసినా బతికిపోగును.) అప్పుడు ప్రతివాళ్ళ మెదడులోనూ కాస్తో కూస్తో ఉండి, అవసరం లేనందున నిద్రిస్తూఉండే 'గిరీశం' నాలో మేల్కొంటాడు. "నేను బతికే ఉన్నాన్రోయ్. (అందులో తను ప్రపంచాంతం వరకూ బతికేఉంటాననే ధీమా ఒకటి) నన్ను మరిచిపోడం మీతరం కాద్రోయ్" అంటూ. నాకు తక్షణం ఏ కడుపు నెప్పో ఒస్తుంది. (హోటల్లో భోంచేస్తే ఇంకా సహజంగాఉందునుగదా!) ఆవిడలో ఎప్పుడూ హుషారుగాఉండే చాణక్యుడు కార్యరంగంలోకి ఉరుకుతాడు. ఆవిడ తనో ఫిలిమ్ కెమేరా ముందున్నాననుకుంటుందేమో, బాగా నటిస్తుంది. "అయ్యయ్యో! ఈయనకి వారంరోజులనుంచి కడుపునెప్పివస్తున్నా డాక్టరుని తీసుకొద్దామంటే డబ్బులేదు," అని అన్నతర్వాత ఆమె చీరపొడవున ఓ నిట్టూర్పు వెలువడుతుంది. అప్పటికి ఆ నక్షత్రకద్వయం మాకొంప పరిసరాల్లోకి రావడం క్రీగంటితో కనిపెట్టిన ఆవిడ స్వరం హెచ్చిస్తుంది మానవత్వం ఏమాత్రంఉన్నా అది తలవంచేకాలి స్ఫురిస్తూ: "ఇంతకుముందు ఏఆపదొచ్చినా (ఆవిడ స్నోసీసాలు, పౌడరు పీపాలు కొనమనడం నాకు ఆపదేనని ఆమె గుర్తించినందుకు ధన్యవాదాలు.) రంగయ్యగారు, లింగయ్యగారు దేవుళ్లలా కాపాడేవారు. ఇప్పుడెక్కడున్నారో ఓపాతిక అడుగుదామంటే" అని విసురుగా వెళ్తుంది వీధిగుమ్మంలోకి ముక్కుచీదేమిషతో. అప్పటికే ఆ వడ్డికాసులవాళ్లగుండెల్లో పెద్దబరువు చేరి ఉంటుంది. ఆవిడ తమని చూడటంలో గల ప్రమాదం గుర్తించి పెద్దపెద్ద అంగలతో తమ సుదీర్ఘకాయాలను ముందుకు తోస్తూ నడుస్తారు. ముందు జాగ్రత్తకని నెత్తిన గుడ్డ వరుస్తారు. (వాళ్ల బట్టతలలే వాళ్లకి గుర్తు) మరో నెలదాకా వారిదర్శనభాగ్యం కలుగదు.

గొప్పగొప్ప రచయితల యిళ్లకి వెళ్లి వాళ్లని పొగుడుతున్నట్టు నటించి, "నే రాసినకథ చూస్తారా? ఇది బావుంటే, అంటే మీరు బావుందని అంటేపత్రికల వాళ్ళకిస్తాను" అంటాను. "ఏవైనా మహాగ్రంధాలు వ్రాస్తున్నారా"అని అడుగుతాను. వాళ్లపిల్లల్ని (అంటే పండితుల పుత్రుల్ని) మచ్చికచేసుకుని లాలించడం లాంటివి చేసి సెలవుతీసుకుంటాను. మధ్యాహ్నపుఎండలో మద్రాసు తారురోడ్లమీద పాతచెప్పుల నీడుస్తూ, వేడెక్కిన వాతలను మధ్య మధ్య తడుముకుంటూ ఇంటికి చేరతాను.

తిరిగి నా విహారానికి బయలుదేరతాను మూడుగంటల పరిసరాల్లో. ఆ సమయంలో 'ఇంట్లో లేరు' అని సాగనంపటానికి వీలుండదు నా గురుపత్నులకి. ఎందుకంటే ఘనత వహించిన ఆ కవులు కలల్లో విహరిస్తూంటారు వరండాలలో, మాటిమాటికీ నిరుద్యోగుల్లా తారసిల్లి పలకరించే నాబోంట్లను వీధులకి ఒదిలేసి. వారు నిద్రపోతారు అని తెలిసి ఎందుకెళ్ళారు. అనే ప్రశ్న రావచ్చు. ఏం లేదు. "మీకోసం ఆయనెవరోవచ్చివెళ్లారు" అని చెప్తుందా కవిపత్ని. ఎవరో అని తికమక పడతారు ఆ కవిగారు వెలవెలపోతున్న సూర్యుని వెలుగులో. మర్నాడు నే వెళ్తే "ఆయనే..." అంటుంది కవిపత్ని సగం స్వగతంతో. మేం కాసేపు నవ్వుకుంటాం. అంతే. ఈ నిరుద్యోగి ప్రతి చిన్న విషయంలోనూ ఛార్లీచాప్లిన్ని, వుడ్ హౌస్ నీ చూస్తాడు.

ఉద్యోగం ఊడటం ధర్మమా అని పత్రికా కార్యాలయాలకి స్వయంగా వెళ్లడానికి వీలుపడుతోంది. అక్కడ పేపరు బోయ్ దగ్గర్నుంచి, సంపాదకులవరకూ నాకు పరిచితులే. తన ఉద్యోగం రోజుల్లో కోరచూపులూ, దొంగనవ్వులూమాత్రం చూసిన ఈ మాజీ ఉద్యోగి అక్కడి చిరునవ్వులు చూస్తాడు. 'మీ కథ బావుంది' అంటూ వారిచ్చిన పారితోషికం, సంచికా తీసుకు బయటపడతాడు. వెనక్కి తిరిగి ఆ పత్రికా కార్యాలయం చూసి ఎంత గర్విస్తాడో, ఆనందిస్తాడో, మనస్సులోనే ఆ కార్యాలయానికి ఎన్ని నమస్కృతులందజేస్తాడో. "ఎంత మోగించినా హారన్ వినపడదేం" అన్న ఏ గోద్రెజ్ వాళ్ల కారుడ్రైవరు కంచుకంఠమో విని ఈలోకంలో పడతాడు. జేబులో ఆ డబ్బు చూసి ఆనందిస్తాడు! అల్ప సంతోషి.

ఏడు అంటే ఈ నిరుద్యోగి, నేను ఇల్లు చేరేసమయానికి ఆవిడ వీధిగుమ్మంలో నిలబడుతుంది చిరునవ్వులతో. నా మిత్రులు గుమాస్తాలు ఈ అదృష్టానికి నోచుకోలేదు. వాళ్ల భార్యలు నవ్వరుట, ధుమధుమనోములు పట్టారుట. ఘనుతారీకు ప్రత్యేకత లేదుట. వాళ్లు కోరేకోర్కెలు కోతికథలో మొసలి పెళ్లాన్ని జ్ఞాపకం తెస్తాయిట. నేను ఉత్సాహంగా చెప్తూఉంటాను ఆవిడ

# అసమర్థత

నిజానికి నేను రాస్తున్నది అంత వింత అయినది కాని, విషాదకరమైనది కాని కాదు - ఎందుచేతనంటే మనం ఎన్నో వింటూనే ఉంటాం ప్రతిరోజూ - రైళ్ళు తిరగబడి ఎంతోమంది చనిపోయేరనీ, వరదలవల్ల ఎంతో ధన జన నష్టం సంభవించిందని భూకంపాలవల్ల, యుద్ధాల మూలంగాను ఊహించలేనంత ప్రాణనష్టం సంభవిస్తున్నదనీను.

ఇలాంటి వార్తలు వినడంవల్ల మన కేమీ అనిపించదు. "ఆఁహాఁ, అలాగా?" అని ఒక్కమారు ఆశ్చర్యం ప్రకటించి ఊరుకొంటాం. కాని, మన కళ్లముందు కారు కింద కుక్కపిల్లపడి చచ్చిపోయిందంటే లేకపోతే మూర్ఛవచ్చి మనిషి రోడ్డుమీద పడి కొట్టుకొంటూఉంటే, అంత నిర్లిప్తంగా ఉండలేం - ఏదో గాఢమైన అనుభవం పొందుతాం. ఈ వార్త కనబడ్డవాళ్లందరితోనూ చెప్తాం. వాళ్లుమాత్రం "ఆఁహాఁ, అలాగా?" అని ఊరుకొంటారు.

మొదట ఆ యింట్లో ప్రవేశించగానే "ఊరితో సంబంధం లేకుండా ఒంటరిగా ఉండవలసి వచ్చింది" అనిపించింది. అయితే, అటువంటి భయం అనవసరమనిపించింది రంగడు దగ్గరలోనే ఉంటున్నాడని తెలిసి. ఒంటరిగా ఉన్నా నన్న బెంగే లేకపోతే రంగడి మంచిచెడ్డలు తెలుసుకోవలసిన అవసరమే కలిగిఉండదు నాకు.

గ్రామంలో రంగడంటే అందరికీ తెలుసును. మొండిరంగడంటే మరీ సులువుగా తెలుస్తుంది. రంగడిగురించి చెప్పుకొని నవ్వుకొందికి చాలా విషయాలున్నాయి. ప్రేమ కలాపాల విషయంలో రంగడి శక్తిసామర్థ్యాలు అద్వితీయమైనవి. ఆరేసి మాసాల కొకమారు భార్యని బదలాయించెయ్యడం రంగడికి అతి సాధారణ విషయం. ప్రస్తుతం నాలుగు మాసాల గర్భవతి అతని భార్యస్థానాన్ని ఆక్రమించుకొని ఉంది.

రంగడితో ఉన్న అవసరం అంతా గ్రామంలోని చిల్లరవర్తకులకి. ఆజానుబాహువు - మంచి కండపుష్టి ఉంది. ఎంతలావు సామానైనా అవలీలగా నమ్మకంగా అనుకొన్న స్థలానికి చేరవేస్తాడని అందరి విశ్వాసం. రంగడితో కూలిబేరం చేయడం అంటూ లేదు. రంగడిచేత గాడిద పని చేయించుకోవచ్చును, మంచిమీద. తిక్క పుట్టిందంటేమాత్రం వాడిచేత ఏమీ చేయించలేరు. ఈ సంగతికూడా అందరికీ తెలుసును.

ప్రణవానంద

చుట్టుపక్కల ఊళ్లన్నీ డ్యూటీ పేరుతో చాంద్రాయణం చేసి, సాయంకాలానికి ఇంటికి చేరుకోడం నా అలవాటు. ఆ సమయంలో ఆరుబయట మంచం వాల్చుకొని రంగడు సతీసమేతంగా కూర్చొనేవాడు. ఒకొక్కక్కనాడు భరించలేనంత రాగాలాపన వినిపిస్తూఉండేది. రంగడికి దాపరికమంటూలేదు. కాగా, భార్యాభర్తల పరస్పరాలాపాలు వినే యోగం దగ్గరగా ఉండడం చేత నాకు తప్పేదికాదు.

రోజూ ఒకమారు రాత్రి నా దగ్గరకు వచ్చేవాడు. చుట్టో, అగ్గిపెట్టే, ఒక కాడబ్బులో ఏదో అడిగేవాడు. వెళుతూ ఒకమారు అవసరమైతే కేక వేయండి బాబూ ఇక్కడే ఉంటానుకదూ అనేవాడు.

ఆమధ్య ఒక వారంరోజులు గ్రామంలో లేను. తిరిగి వచ్చేసరికి రంగడు కనిపించేడు.

మనిషి బాగా నీరసించిపోయాడు. నన్ను చూడగానే ఎంతో ఆప్యాయత కనబరిచేడు. నాకూ అలాగే అనిపించింది. ఎక్కువ సంబంధం లేకపోయినా పరస్పరం ఈ ఆత్మీయత ఎలా కలిగిందో చెప్పలేను. ఎన్నో కారణాలు చెప్పుకొని మనం తృప్తి పడవచ్చును. కాని, ఆ కారణాలు చాలా చోట్ల అన్వయించబడుతాయి.

ఏమలా ఉన్నావని అడిగేను.

"బాబూ! నాలుగు రోజులయింది, నులిగడుపుగా ఉంది. కూలికి ఎక్కడికీ పోలేదు" అన్నాడు.

"మాకు మందేటిబాబూ! అదే పోతాది" అన్నాడు.

జబ్బుచేస్తే మందు పుచ్చుకోడం అన్నది ఆ ప్రకృతులకి అంత అలవాటయిన సంగతి కాదు; అదీకాక, మందుపుచ్చుకోవాలంటే అంత సులువయినవిషయమూ కాదు.

ఊళ్లో వైద్యుడు వెంకట్రాయడుగారు లేకపోలేదుగాని కూలినాలి చేసుకొనేవాళ్లకి వైద్యంచేస్తే ఎలాగడుస్తుంది ఆయనబ్రతుకు! వాళ్లకి శ్రద్ధలేదు, తక్కినవారు పట్టించుకోరు.

నులిగడుపు (డిసెంట్రీ) ఏమంత పెద్ద జబ్బేమీకాదు. ఇలాంటి చిల్లరజబ్బులకి ఏఏమందులిస్తారో నాకు తెలుసును. అవి ఏమంత ఖరీదయినమందులు కావు కూడాను. ఆమాత్రం మందులు నేను కొని ఇవ్వగలను. కాని, నేను డాక్టరుని కాదు - తీరా మనం తెలిసీ తెలియకుండా మందిస్తే అది ఏమైనా వికటిస్తుందేమో? ఇంతకీ రంగడు చెప్పినట్టు దానంతటదే పోవచ్చును. ఇంతకంటే మరి విపులంగానూ ఆలోచించలేకపోయాను.

"తిండి తిన్నావా?" అని అడిగేను.

"తిన్నాను బాబూ!" అన్నాడు అనుమానంగా.

రంగడు వెళ్లిపోయినతరవాత జబ్బులూ, మందులూ, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్యసహాయమూ, ప్రజలఅజ్ఞానమూ మొదలయిన విషయాలు ఎంతోసేపు మనస్సులో మెదిలేయి

తరవాత మర్నాటి కార్యక్రమానికి అన్నీ సర్దుకోవలసి రావడంమూలాన నా గొడవలో నేను పడిపోయేను.

ఆవేళ సాయంత్రం ఇంటికి వచ్చి కొంత విశ్రాంతిగా కూర్చున్నాను పేపరు చదువుకొంటూ.

దగ్గరలోనే కేకలు వినిపించాయి.

"కాలూ చెయ్యీ గట్టిగా ఉన్నప్పుడు మేం కనిపించేమా? మా కోనాడేనా ఇంత గంజి పోసినావా? ఇప్పుడు నీ కళ్లకి మేం కనిపించినాము; ఇప్పుడు మేం చెయ్యాల— ఊరుముండల్నందర్నీ తెచ్చినావు, అళ్ళే కేటి కావాల? తిండి పెట్టినంతకాలం ఉంటారు. అది నేకపోతే ఎవురిదారి వారిది - దానిదేమీ తప్పుకాదు - నిన్నే అనాల"—

నా డైరీని. కళ్లు ఊఁకొడ్తూనే వోకొట్టే స్తుంది...బిచ్చగాడినీ, లక్షాధికారినీ పక్షపాతంలేకుండా తన ఒడిలోకి తీసుకొని వాళ్ళకాగోజిచ్చిన బొబ్బలకు మందురాసి మూన్చే నిద్రాదేవత ఒడిలోకి. నా నిరుద్యోగజీవితం ఒక విషాదగీతం. కాని విషాదగీతం 'రాజా' పాడితే బాగుండదూ? ★